# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 38 | గురువారం 09, అక్టోబర్ 2025 | పేజీలు: 08 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com





# బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడివేడిగా వాదనలు..

## విచారణ రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

**రేపు మధ్యాహ్నం తదుపరి వాదనలు వింటామన్న హైకోర్టు**

**రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధమన్న పిటిషనర్**

**సమగ్ర అధ్యయనం తర్వాతే బిల్లు తీసుకువచ్చామన్న ప్రభుత్వం**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను రేపు మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేసింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీ చేస్తే స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ జీవోను పలువురు హైకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్. కృష్ణయ్య, వి. హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నాయకులు ఇంప్లీడ్ అయ్యారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50 శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని అన్నారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ సీలింగ్ వర్తించదని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం

..మిగతా 2లో

# ప్రభాకర్ రావుకు బిగుస్తున్న ఉచ్చు

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ**

**ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలన్న తెలంగాణ సర్కార్**

**ఫోరెన్సిక్ నివేదిక కోర్టుకు అందజేత**

02



## దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు

**రెండు దగ్గు మందుల విక్రయాలను నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం**

**రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ దగ్గు మందులను నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు**

**ఈ రెండు దగ్గు మందులను విక్రయించొద్దంటూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు**

**ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తింపు**

03

# గ్రూప్ 1 పరీక్ష పై మౌనం వీడాలి

## రాహుల్ గాంధీ మాటలు నమ్మి నిరుద్యోగులు కాంగ్రెస్ అధికారం

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కులగొడుతారు.**

**త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తాం**

**తక్షణమే గ్రూప్ నియామకాలు రద్దు చేయాలి**

**మళ్లీ గ్రూప్ 1 పరీక్ష పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్**

**తెలంగాణ తెచ్చుకుందే నియామకాల కోసం**

**గ్రూప్1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న కవిత**




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణలో ఉన్న మేధావులు గ్రూప్ 1 పరీక్షలపై మౌనం వీడాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ గ్రూప్ 1 అభ్యర్థులకు ధైర్యం ఇవ్వాలని ధర్నా నిర్వహించామన్నారు. గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయాలని తెలంగాణ జాగృతి టీజీపీఎస్సీ ముట్టడి చేసిన

..మిగతా 2లో



## బైంసా గతే భాగ్యనగరానికి పట్టబోతోంది..

**ఎంఐఎం జూబ్లీహిల్స్‌లో ఎందుకు పోటీ చేయట్లేదు?**

**ఇతర ఎన్నికల్లో దేశమంతా పోటీ చేస్తుంది**

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎంకు మేయర్ పదవి**

**లోపాయికారి ఒప్పందంతోనే బరిలో లేదు**

**అదే నిజమైతే బైంసాలో జరిగిన పరిస్థితే ఇక్కడ జరుగుద్ది**

**కాంగ్రెస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలు**

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

03

## పాక్‌పై ఎందుకు దాడి చేయలేదో

# కాంగ్రెస్ చెప్పాలి

**నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు**

**దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం**

**ముంబై ఉగ్రదాడి తర్వాత యూపీఏ ప్రభుత్వం బలహీనంగా వ్యవహరించిందని విమర్శ**

**మహారాష్ట్రలో అఘాడీ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపణ**



02

## భారత్ తో సంబంధాలు సరిదిద్దండి...

**19 మంది డెమోక్రాటిక్ పార్టీ ఎంపీల సంయుక్త విజ్ఞప్తి**

**ట్రంప్ విధించిన సుంకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం**

**ఈ విధానాలు అమెరికా, భారత్ రెండింటికీ నష్టదాయకమని వెల్లడి**

**భారత్‌ను రష్యా, చైనాల వైపు నెట్టొద్దని ప్రభుత్వానికి హెచ్చరిక**

**చైనాను ఎదుర్కోవడంలో భారత్ కీలక భాగస్వామి అని స్పష్టీకరణ**



03



## జూబ్లీహిల్స్ లో పోటీ చేస్తా..

# అవకాశం ఇవ్వండి

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీకి సిద్ధమన్న బీజేపీ నేత మాధవీలత**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలతో ప్రజలు నష్టపోయారని ఆరోపణ**

**అధిష్ఠానం పరిశీలిస్తున్న జాబితాలో తన పేరుందని వెల్లడి**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారిన జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ నాయకురాలు మాధవీలత ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే ఎన్నికల యుద్ధానికి తాను సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ, "బీఆర్ఎస్, కాంగ్రెస్

..మిగతా 2లో

# సారీ.. అడ్లూరి

**పార్టీ లైన్‌లోనే పనిచేస్తాం**

**మా మధ్య ఎలాంటి విభేదాల్లేవ్**

**క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం**

**ఇద్దరి మంత్రులతో పీసీసీ చీఫ్ వన్ టు వన్**

**వివాదానికి చెక్ పెట్టిన మహేశ్ కుమార్ గౌడ్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనకు సోదరుడని, కాంగ్రెస్ పార్టీలో తమ ఇద్దరికీ 30 ఏళ్ల అనుబంధం, స్నేహబంధం ఉన్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. అలాంటి మిత్రుడిపై తాను ఎలాంటి

..మిగతా 2లో



03

## స్థానిక సంస్థల్లో 90 శాతం సీట్లు మావే

**బీజేపీ బీసీల నోటి కాడ ముద్దను లాగుతుంది**

**90 ఏళ్ల తర్వాత తెలంగాణలో కుల సర్వే**

**బీసీ రిజర్వేషన్ల కేసు గెలుస్తాం**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

## భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం

**జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య**

**ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన**



02

## పాక్‌పై ఎందుకు దాడి చేయలేదో
# కాంగ్రెస్ చెప్పాలి

- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు
- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- ముంబై ఉగ్రదాడి తర్వాత యూపీఏ ప్రభుత్వం బలహీనంగా వ్యవహరించిందని విమర్శ



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం:**
దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం (NMIA) మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. "ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు.
అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్‌టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ (STEP)'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంపై
# వాడివేడిగా వాదనలు..

మొదటిపేజీ తరువాయి
చేయలేదని కోర్టుకు తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ జనాభాను పరిగణనలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధ ఎన్నికల నిర్వహణకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహిస్తే ఎలా అని ప్రశ్నించారు.
ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని కోర్టుకు తెలిపారు. రాజకీయాలకతీతంగా మద్దతు లభించిన తర్వాత జీవోపై స్టే ఇవ్వాలని కోరడం సరికాదని అన్నారు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని, కానీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచవచ్చని తెలిపారు.
శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరని సింఘ్వీ అన్నారు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసన వ్యవస్థదే నిర్ణయమని అన్నారు. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని కోర్టుకు తెలిపారు. కానీ నెలల పాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదని, బిల్లును ఆమోదించడం లేదు లేదా తిరస్కరించడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వారి చర్యల వల్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు.
ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని,




ఈ ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులు ఉన్నాయని అన్నారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం సరికాదని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సమగ్ర అధ్యయనం తర్వాతే ఈ బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చిందని, పూర్తి వాదనలు విన్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## ప్రభాకర్ రావుకు బిగుస్తున్న ఉచ్చు

- ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలన్న తెలంగాణ సర్కార్
- ఫోరెన్సిక్ నివేదిక కోర్టుకు అందజేత

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలో కీలకమైన ఆధారాలు లభించాయని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నుంచి అందిన నివేదికలో, డిజిటల్ ఫోరెన్సిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా అత్యంత ముఖ్యమైన ఆధారాలు సేకరించినట్లు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆధారాలు కేసు దర్యాప్తులో కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో జరిగిన విచారణ సందర్భంగా, ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం కోర్టుకు ఫిర్యాదు చేసింది. దీంతో దర్యాప్తు అధికారులకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా బలమైన ఫోరెన్సిక్ ఆధారాలు లభించిన నేపథ్యంలో ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం గట్టిగా వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను అక్టోబర్ 14వ తేదీకి వాయిదా వేసింది.

## జూబ్లీహిల్స్ లో పోటీ చేస్తా..
# అవకాశం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి
పార్టీల పాలనల వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అధిష్ఠానం పరిశీలిస్తున్న అభ్యర్థుల జాబితాలో నా పేరు కూడా ఉందని తెలిసింది. పార్టీ నాకు అవకాశం కల్పిస్తే జూబ్లీహిల్స్‌లో తప్పకుండా పోటీ చేస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు.
సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉండగా, ఎలాగైనా గెలిచి తమ బలాన్ని చాటాలని కాంగ్రెస్, బీజేపీలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. షెడ్యూల్ విడుదల కావడంతో నియోజకవర్గంలో ప్రచార పర్వం



ఊపందుకోనుంది.
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉంది. వీరిలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలతో పాటు 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# గ్రూప్ 1 పరీక్షపై మౌనం వీడాలి

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వంలో చలనంలేదన్నారు. కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకు బోనస్ ఉద్యోగాలు ఇచ్చుకోండి కానీ , బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దు అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి నిరుద్యోగుల ఓట్లు వేయించుకొని, వారినే మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ ఇంతవరకు రిలీజ్ చేయాలేదన్నారు. పాత ఉద్యోగాలు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చామనిఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. గ్రూప్ 1 పరీక్షను తప్పుడుగా నిర్వహించారన్నారు. పరీక్ష రద్దయ్యే వరకు ప్రభుత్వం మెడలు వుంచుతామన్నారు. గ్రూప్ 1 పరీక్ష పై హరగోపాల్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. అవసరం అయితే నేను హరగోపాల్ ను కలుస్తానన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కుల గొడుతారని స్పష్టం చేశారు. త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.




తక్షణమే గ్రూప్ నియామకాలు రద్దు చేసి, తిరిగి మళ్లీ గ్రూప్ 1 పరీక్ష పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ తెచ్చుకుందే నియామకాల కోసం అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాలి, ప్రెసిడెంటల్ ఆర్డర్ ద్వారా 8 మంది ఆంధ్ర వాళ్ళకి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రెసిడెంటల్ ఆర్డర్ పైన మేము ఉద్యమం చేస్తామని వెల్లడించారు.

# భైంసా గతే భాగ్యనగరానికి పట్టబోతోంది..

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా పోటీచేసే ఎంఐఎం, ఆ పార్టీ పుట్టిన ప్రాంతమైన హైదరాబాద్ లో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాత్రం ఎందుకు పోటీ చేయడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుందని, మరి ఎవరి లబ్ధి కోసం ఈ ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేయడంలేదని ప్రశ్నించారు. ఎంఐఎం పార్టీ పుట్టిన హైదరాబాద్ లో పోటీ చేయకుండా బీహార్ లో పోటీ చేస్తుండటం దేనికి నిదర్శనమని నిలదీశారు. దేశంలో గతంలో జరిగిన ఎన్నికల్లో ఎంఐఎం ఎన్నో రాష్ట్రాల్లో పోటీ చేసిందని, మరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎందుకు తమ అభ్యర్థిని బరిలోకి దించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై ఓటర్లు ఆలోచన చేయాలని రఘునందన్ రావు కోరారు. ఆ పార్టీకి జూబ్లీహిల్స్ లో ఓటు బ్యాంకు ఉందని, 2014లో రెండోస్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. అసదుద్దీన్ కాంగ్రెస్ కు మద్దతివ్వాలని చూస్తున్నట్లు తెలిసిందని, అక్బరుద్దీన్ బీఆర్ఎస్ కు ఇద్దామంటున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని డిక్లేర్ చేస్తే ఎవరు చెబితే అతడిని ఫైనల్ చేశారనేది తెలుతుందని వ్యాఖ్యానించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎంకు చెందిన వారిని మేయర్ పదవి ఇవ్వాలనే లోపాయికారి ఒప్పందంలో భాగంగా ఎంఐఎం ఈ పోటీలో నిలబడటం లేదని ఆయన వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ లో ఇప్పటికిప్పుడు ఖబర్ స్తాన్ ఎందుకు కట్టాల్సి వచ్చిందని ఎంపీ నిలదీశారు. రాత్రికి రాత్రే జీవోలు ఎవరి లబ్ధి కోసం తీస్తున్నారని ప్రశ్నించారు. గతంలో ఎంఐఎంలో ఉన్నవాళ్లే వచ్చి ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పోటీ చేయాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనని, ఒక్క తాను ముక్కలేనని ఆయన విమర్శలు చేశాఉ. ఎంఐఎం నుంచి మేయర్ అయితే భైంసాలో ఏం జరిగిందో అదే హైదరాబద్ లో జరిగే అవకాశముందని రఘునందన్ రావు స్పష్టంచేశారు. కాంగ్రెస్ కూడా




ముస్లింల సంక్షేమం కోసం ఏమీ చేయలేదని విమర్శలు చేశారు. కేవలం ఓట్ల కోసమే అక్కున చేర్చుకుంటోందన్నారు. ముస్లింలకు ప్రియారిటీ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఏం చేసిందని, కనీసం ముస్లింలకు మంత్రి పదవి అయినా ఇచ్చిందా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు అవకాశం ఇచ్చారని, ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని, మార్పు ఏంటో చూడాలని కోరారు. తాము ఒక్కరం గెలిచినా.. ముగ్గురు గెలిచినా, 8 మంది గెలిచినా ఎవరికీ తల వంచలేదని, వంచబోమని ఆయన స్పష్టంచేశారు. అదే బీఆర్ఎస్ లో కొందరు అటు.. ఇంకొందరు ఇటు మారారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు సీజేఐపై జరిగిన దాడిని రఘునందన్ రావు ఖండించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం

- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య
- ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశా





నిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు.
బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.

# సారీ.. అడ్లూరి

మొదటిపేజీ తరువాయి
వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, ఎవరిపైనా దురుసుగా ప్రవర్తించే వ్యక్తిత్వం తనది కాదంటూ కొట్టిపరేశారు. అయితే, రాజకీయ దురుద్దేశంతో కొంతమంది తన వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేశారన్నారు. దాంతో ఏర్పడిన అపార్థాల వలన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకున్నట్లు తనకు తెలిసిందని, అందుకే చింతిస్తున్నట్లు తెలిపారు. ఆయన మనసుకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు తాను క్షమాపణ చెప్పేందుకు కూడా వెనకడానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో, ప్రజల అభ్యున్నతికై తామిద్దరం కలిసి కృషి చేస్తామన్నారు.



**వివాదానికి చెక్ పెట్టేందుకు పీసీసీ చీఫ్ చొరవ**
రెండు రోజుల క్రితం మొదలైన ఇద్దరి మంత్రుల వివాదానికి చెక్ పెట్టేందుకు పీసీసీ చీఫ్ చొరవ తీసుకున్నారు. బుధవారం ఇద్దరు మంత్రులను తన నివాసానికి పిలిపించుకొని చర్చించారు. మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల లక్ష్మణ్ నోచ్చుకోవడం, యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వివరించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పినట్లు పీసీసీ చీఫ్ వివరించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఇద్దరూ కష్టపడి పైకొచ్చిన నేతలేనని వెల్లడించారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. మంత్రులు మాట్లాడేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు.



# స్థానిక సంస్థల్లో 90 శాతం సీట్లు మావే

- బీజేపీ బీసీ ల నోటి కాడ ముద్దను లాగుతుంది
- 90 ఏళ్ల తర్వాత తెలంగాణలో కుల సర్వే
- బీసీ రిజర్వేషన్ల కేసు గెలుస్తాం
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లు తమవే అంటూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీజేపీ బీసీల నోటి కాడ ముద్దను లాగుతుందన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్ ల మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్లపై తమ అడ్వకేట్లు కోర్టులో బలమైన వాదనలు వినిపించారన్నారు. బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తామన్నారు. 1930 (దాదాపు 90 సంవత్సరాల) తరవాత తెలంగాణలో కుల సర్వే జరిగిందన్నారు. తమ ప్రభుత్వం పకడ్బందీగా ప్రోసీజర్ ఫాలో అయిందన్నారు. రాజకీయ మైలేజ్ లో భాగంగానే బీసీ బిల్లు, ఆర్డినెన్స్ లకు బ్రేకులు పడ్డాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించిందన్నారు. కోర్టుల్లోనూ అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నట్లు పీసీసీ వెల్లడించారు. బీజేపీ బీసీల నోటి కాడ ముద్దను లాగే ప్రయత్నం చేస్తోందన్నారు. బీసీల కోసం మూడు చట్టాలు తీసుకురాగా, అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు.కుల మతాలకు అతీతంగా సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు, ప్రజాప్రతి నిధులు మద్దతు తెలిపారన్నారు. ఇక పది నియోజక వర్గాల్లో పాత కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లపై ముందుకు వెళ్తామన్నారు. అయితే యధావిధిగా ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. గురువారం నుంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ ప్రాసెస్ లు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు

- రెండు దగ్గు మందుల విక్రయాలను నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం
- రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ దగ్గు మందులను నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు
- ఈ రెండు దగ్గు మందులను విక్రయించొద్దంటూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు
- ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తింపు.

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పీఫ్రెష్‌టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్‌డ్రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలోని Sresan Pharmaceuticals తయారు చేసిన కోల్‌డ్రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదు అని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.



# ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు

**వికారాబాద్,(ప్రజా స్వరం):**

ఇటీవల అనారోగ్యానికి గురై పేస్ మేకర్ ఇంప్లాంటేషన్ చికిత్స చేయించుకుని, బెంగుళూరులో విశ్రాంతి తీసుకుంటున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే , డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి , మాజీ ఎంపీ, సీనియర్ నాయకులు వి.హనుమంత్ రావు లు బుధవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ప్రజా జీవితంలో క్రియాశీలకంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున స్థానిక ఎన్నికలు మరియు రిజర్వేషన్ ల గురించి వారితో మాట్లాడటం జరిగింది.

# భారత్ తో సంబంధాలు సరిదిద్దండి...

- 19 మంది డెమోక్రాటిక్ పార్టీ ఎంపీల సంయుక్త విజ్ఞప్తి
- ట్రంప్ విధించిన సుంకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం
- ఈ విధానాలు అమెరికా, భారత్ రెండింటికీ నష్టదాయకమని వెల్లడి
- భారత్‌ను రష్యా, చైనాల వైపు నెట్టొద్దని ప్రభుత్వానికి హెచ్చరిక
- చైనాను ఎదుర్కోవడంలో భారత్ కీలక భాగస్వామి అని స్పష్టీకరణ

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**



భారత్‌తో దెబ్బతింటున్న కీలక భాగస్వామ్యాన్ని వెంటనే చక్కదిద్దాలని, సంబంధాలను పునరుద్ధరించాలని కోరుతూ 19 మంది అమెరికా చట్టసభ సభ్యులు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాశారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం ఇటీవల 50 శాతం వరకు సుంకాలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వీరంతా, ఈ చర్యలు ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేఖపై సంతకం చేసిన వారిలో డెబొరా రాస్, రో ఖన్నా, ప్రమీలా జయపాల్, రాజా కృష్ణమూర్తి వంటి ప్రముఖ డెమోక్రాటిక్ నేతలు ఉండగా, రిపబ్లికన్ పార్టీ నుంచి ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం.
"మీ పరిపాలనలో తీసుకుంటున్న చర్యల వల్ల, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. ఇది రెండు దేశాలకూ ప్రతికూల పరిణామాలకు దారి తీస్తోంది. ఈ కీలక భాగస్వామ్యాన్ని సరిదిద్దడానికి మీరు తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని వారు తమ లేఖలో స్పష్టం చేశారు.
తామంతా పెద్ద సంఖ్యలో భారతీయఅమెరికన్లు నివసించే జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, వారికి భారత్‌తో బలమైన సాంస్కృతిక, ఆర్థిక బంధాలున్నాయని గుర్తుచేశారు.
ట్రంప్ ప్రభుత్వం పెంచిన సుంకాల వల్ల అమెరికా వినియోగదారులపై ధరల భారం పడుతోందని, అమెరికన్ కంపెనీలు ఆధారపడే సరఫరా గొలుసులు దెబ్బతింటున్నాయని ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ల నుంచి ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వరకు అనేక కీలక రంగాలలో అమెరికా తయారీదారులు భారత్‌పై ఆధారపడి ఉన్నారని వివరించారు. ఈ సుంకాల పెంపు ఇరు దేశాల్లో లక్షలాది ఉద్యోగాలకు ముప్పు తెచ్చిపెడుతుందని హెచ్చరించారు.
అమెరికా అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా, భారత ప్రభుత్వం రష్యా, చైనాలతో దౌత్య, ఆర్థిక సంబంధాలను పెంచుకునేలా ఒత్తిడికి గురవుతోందని వారు హెచ్చరించారు.
"ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడుకు కళ్లెం వేయడంలో భారత్ పాత్ర ఎంతో కీలకం. ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి 'క్వాడ్' కూటమిలో అమెరికాకు భారత్ ఒక ముఖ్యమైన భాగస్వామి. ఇలాంటి సమయంలో మన చర్యలు భారత్‌ను దూరం చేసేలా ఉండకూడదు" అని వారు హితవు పలికారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలే తప్ప, ఘర్షణ వైఖరి తగదని వారు ట్రంప్‌కు సూచించారు.





# ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నాం

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు
- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ వినతి

**వికారాబాద్, అక్టోబర్ 8(ప్రజా స్వరం):**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్ పిటి సి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించి మొదటి విడతన ఈ నెల 9 న 11, జడ్పీటిసిలు,115 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని, అలాగే నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం ఎం పి డి ఓ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నామినేషన్ ల ప్రక్రియ పై పలు సూచనలు చేశారు.. నామినేషన్ ల స్వీకరణ లో ఎ ఒక్క అప్లికేషన్ కూడ రిజెక్టు కాకుండా చూసుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని, ఎలాంటి సమస్యలు ఏర్పడ కుండా జాగ్రత్త లు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా నామినేషన్ ల స్వీకరణ పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ జెడ్పి సీఈవో సుధీర్, డిపిఓ జయసుధ, ఆర్ డి ఓ వాసు చంద్ర , డి ఎస్ పి లు ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.





# కాంగ్రెస్ పార్టీ నుంచి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరికలు

**పరిగి, అక్టోబర్ 8(ప్రజా స్వరం):**

దోమ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి మహేష్ రెడ్డి స్వాగతించారు.

# రాయపోల్ జడ్పీటీసీ బరిలో మౌనిక రాజిరెడ్డి

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 ప్రజా స్వరం**



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల నిర్వహణకు సిద్ధమవుతుంది. దానిలో భాగంగానే రాయపోల్ మండల జడ్పిటిసి స్థానానికి అన్ రిజర్వుడ్ మహిళకు కేటాయించబడింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపోల్ మండల జడ్పీటీసీ బరిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి సతీమణి మౌనిక పోటీలో నిలపడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. రాజిరెడ్డి మొదట నుండి తెలంగాణ ఉద్యమకారుడుగా 2001 నుంచి అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ లో కొనసాగుతున్నారు. 2004 విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వివిధ హోదాలో కొనసాగడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో రాయపోల్ మండల కేంద్ర సర్పంచ్ గా మౌనిక రాజిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించడం జరిగింది. అదే విధంగా ఉద్యమ సమయంలో రాజిరెడ్డి అనేకసార్లు కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లడం జరిగింది. కరోనా కష్టకాలంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ సభ్యులు మరణిస్తే కూడా దగ్గరకు వెళ్లి అంత్యక్రియలు చేయడానికి భయాందోళనకు గురవుతున్న సందర్భంలో మండల కేంద్రంలో కరోనాతో చనిపోయిన వ్యక్తులకు తానే స్వయంగా అంతక్రియలు నిర్వహించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఏ ఆపద వచ్చిన అండగా నిలిచేవారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా నాయకుడిగా మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు , దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరు ఉంది. ఏది ఏమైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశమిస్తే ప్రజలందరూ సహకారంతో మండల ప్రజలకు సేవ చేయడానికి ముందు ఉంటానని, పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా భారీ మెజార్టీతోటి మండల జడ్పిటిసిగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లకు శ్రీకారం ప్రారంభం

- **దౌల్తాబాద్ ఇన్‌చార్జ్ ఎంపీడీవో గఫూర్ ఖాద్రి**

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వరం):**



మండల పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల నామినేషన్ల స్వీకరణకు గురువారం నుండి అధికారికంగా శ్రీకారం చుట్టనున్నట్లు దౌల్తాబాద్ ఇన్‌చార్జ్ ఎంపీడీవో గఫూర్ ఖాద్రి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్దేశిత సమయాల్లో సమర్పించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏవైనా అనుమానాలు లేదా సాంకేతిక సమస్యలు తలెత్తిన పక్షంలో ఎన్నికల సిబ్బందిని సంప్రదించవచ్చని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ అభ్యర్థిత్వాన్ని సమర్పించే హక్కు కలిగివున్నందున, అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఎంపీటీసీ నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వరం):**

మండల పరిధిలో ఎంపీటీసీ (MPTC) ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ ప్రక్రియ కొనసాగనుందని రిటర్నింగ్ అధికారి (RO) తెలిపారు. నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రారంభమవుతుంది. నామినేషన్ చివరి తేదీ అక్టోబర్ 11, పరిశీలన అక్టోబర్ 12, కాగా ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 15గా నిర్ణయించారు. అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించబడుతుంది.ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్ సమర్పణకు ముందు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచించారు. నామినేషన్ సమయంలో కింది పత్రాలు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది:

**నామినేషన్ పత్రం (Form-III)**
భ్రష్టాచార నిరోధక ప్రమాణ పత్రం (Affidavit)
ఛాలన్ రశీదు (నామినేషన్ డిపాజిట్ చెల్లింపు)
వోటరు గుర్తింపు కార్డు
కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైతే)
పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు
భ్యర్థులు తమ వివరాలు సరిగ్గా నింపి, నిర్దేశిత సమయంలో రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ పత్రాలు సమర్పించాలని మండల అధికారులు సూచించారు.
సాధారణ అభ్యర్థుల డిపాజిట్ రూ. 1000 కాగా, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ. 500గా నిర్ణయించారు.
నామినేషన్ల పరిశీలన సందర్భంగా అవసరమైన స్పష్టత లేకుంటే పత్రాలు తిరస్కరించే అవకాశం ఉంటుందని అధికారులు హెచ్చరించారు.
మండలంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని తహశీల్దార్ పేర్కొన్నారు.

## తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ బండారు రాజయ్య మృతి



- **గ్రామ సేవలపై కొనసాగిన గుర్తింపు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 8: ప్రజాస్వరం**

సిద్ధిపేట జిల్లా, దౌల్తాబాద్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు రాజయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గ్రామాభివృద్ధి , ప్రజా సేవలలో చేసిన కృషి ద్వారా గ్రామస్థుల గుండెల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. రాజయ్య తన పాలనలో, ముఖ్యంగా గ్రామానికి మేలు చేర్చే కార్యక్రమాలలో భాగస్వామ్యమై, ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి, నాయకత్వ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆయన మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి హయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కూడా గుర్తింపు పొందారు.తిరుమలాపూర్ గ్రామంలో ఆయన అంత్యక్రియ జరుగగా, తెలుగుదేశం పార్టీతో పని చేసిన అనేక నాయకులు, స్థానికులు పాల్గొని నివాళులు అర్పించారు. గ్రామస్థులంతా



## మూఢనమ్మకాలకు చెక్ – 'కనువిప్పు'తో ప్రజల్లో చైతన్యం

- **సైబర్ నేరాలు, మహిళా రక్షణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన పోలీసులు**

**దౌల్తాబాద్ అక్టోబర్ 8 ప్రజాస్వరం :**

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో మంగళవారం రాత్రి సిద్దిపేట పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో "కనువిప్పు" అనే అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, సోషల్ మీడియా ప్రభావం, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు. దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ — మహిళలు ఒంటరిగా ప్రయాణించే సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇటీవల చోటు చేసుకుంటున్న చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలపై ఆధారపడకుండా, ఆరోగ్యం బాగోలేని పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని, మంత్రాలు, తంత్రాలకు లోనుకాకూడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో ఏవైనా విభేదాలు తలెత్తితే పెద్దలను సంప్రదించి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని మార్చేస్తాయని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కాని సందర్భంలో పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, గుర్తు తెలియని ఫోన్ కాల్స్‌కి స్పందించకూడదని, తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, బ్యాంక్ లేదా ఆధార్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని చెప్పారు. అలాగే, గ్రామ పరిధిలో ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే, వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ (8712667100) కు సమాచారం అందించాలని కోరారు. సమాచారదాత పేరును గోప్యంగా ఉంచి నగదు బహుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, అలాగే తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, బాబాయి, క్రాంతికుమార్, దేవదాస్ తదితరులు పాటలు, నాటకాల రూపంలో మూఢనమ్మకాల దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాల ప్రమాదాలు వంటి అంశాలను కళ్లకు కట్టినట్లు చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వారం):**

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీమ్ లీడర్ ఆశ రామారావు బుధవారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఓటు హక్కు వినియోగం, పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్, సైబర్ నేరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, యువత గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరవచ్చని రామారావు అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఆదేశాల ప్రకారం, వర్షాకాలంలో పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధం, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం, సీజనల్ వ్యాధులు నివారించడం వంటి అంశాలపై పాటల ద్వారా అవగాహన అందించారు. రాజకీయ అవగాహన భాగంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని కూడా రామారావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీకోడు నర్సింలు, బిట్ల ఎల్లం, తుమ్మల ఎల్లం, సందుర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

- **జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.**

**దౌల్తాబాద్ అక్టోబర్ 8 ప్రజా స్వరం**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం అదించాలని అలాగే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం ఎల్కల్ ప్రాథమిక పాఠశాల, బేగంపేట ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, దొడ్లపల్లి ప్రాథమిక పాఠశాల, వడ్డేపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సయ్యద్ నగర్ ప్రాథమిక పాఠశాల, రామారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరానగర్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగిందని విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారమే నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. లేనియెడల చర్యలు తీసుకోబడతాయన్నారు. అలాగే తరగతి, విద్యార్థుల వారిగా చదవడం రాయడం, ప్రతి సబ్జెక్టు సామర్థ్యాలు వస్తున్నాయా అని పరిశీలించారు. కొందరు విద్యార్థులకు డిక్టేషన్ నిర్వహించి తప్పకుండా అందరూ చదవడం, రాయడం వచ్చేటట్లు చూడాలన్నారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం వచ్చేటట్లు తప్పనిసరిగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని తరగతి వారిగా స్లిప్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులకు పరీక్షలపై ఉన్న ఒత్తిడిని తొలగించాలని సూచించడం జరిగిందన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ డీఈవోగా ఎంపికైన శ్రీనివాస్ రెడ్డికి వడ్డేపల్లి ఉపాధ్యాయులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు యాదగిరి, స్వామి గౌడ్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, అక్టోబర్ 8(ప్రజా స్వరం) :**

జిల్లాలో సమాచార హక్కు చట్టం2005 పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉండాలని, ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. డిఆర్ఓ మంగీలాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార సమాచార హక్కు చట్టం పై అవగాహనా కలిపించారు. ఈ సమావేశం లోఆర్ డి ఓ వాసు చంద్ర,డిప్యూటీ కలెక్టర్ లు (ట్రైనీ) చంద్ర కిరణ్, పూజ, వివిధ జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలి



- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, అక్టోబర్ 8(ప్రజా స్వరం ):**

ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రం లోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాల పై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శనలో భాగంగా ఏటిసి ఇంచార్జ్ ఎస్.ఎం. సరుష్, ఏటి సిబ్బంది ఉన్నారు.





## మాడుగులపల్లి మండలంలో ఐకేపీ సెంటర్లను
# ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మాడుగులపల్లి అక్టోబర్08(ప్రజా స్వరం) :**

బుధవారం మాడుగులపల్లి మండల పరిధి లోని గారకొండ పాలెం,గుర్రప్ప గూడెం ,ఆగ మొత్కూర్ చిరుమర్తి,పాములపాడు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక అధికారులతో కలిసి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల కు అమ్మకానికి అప్పజెప్పి నష్టపోతున్నారనే భావనతో ప్రభుత్వమే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రైతుల నుండి నేరుగ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు కూడా సంఘాలకు సహకరిస్తూ తన వ్యవసాయ భూమిలో కోసినటువంటి పంటను నాణ్యతగా పచ్చి మరియు తాలు లేకుండా చూసుకుని ఐకేపీ సెంటర్లకు తీసుకువస్తే సెంటర్లు నిర్వహిస్తున్నటువంటి సంఘా సభ్యులు ధాన్యం ధాన్యం మ్యాచర్ను బట్టి వెంటనే కాంటాలు వేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం గ్రేడ్ ఏ రకానికి 2389, సాధారణ రకానికి 2369 గా ప్రభుత్వం నిర్ణయించిందని సనాలకు క్వాంటకు 500 బోనసు కూడా అందిస్తుందని, రైతులు ఇది గ్రహించి సంఘాలకు సహకరించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి, డీపీఎం సోమయ్య,ఏపీఎం మధు సూదన్ మరియు సీసీలు,సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ శ్రేణులు

**పరిగి, అక్టోబర్ 8 (ప్రజా స్వరం) :**

పరిగి నియోజకవర్గం పూడూరు మండలం మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుధ వారం పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెంకట రెడ్డి, ఇంద్రా రెడ్డి, తెలుగు నర్సింహులు, బాలరాజు, శ్రీకాంత్, అనుక్, పత్తి వెంకటేష్ తదితరులు సహా సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ "ప్రజల కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మాకు ఆకర్షణగా మారాయి. అందుకే ఈ రోజు కాంగ్రెస్ కుటుంబంలో చేరుతున్నాము అని తెలిపారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారు.గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో,ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ మాకు ఎంతో ప్రేరణనిచ్చింది. అందుకే ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం" అని పేర్కొన్నారు.



# తూంకుంటలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన



**శామీర్ పేట అక్టోబర్ 08(ప్రజాస్వరం) :**

తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని దేవరయంజాల్, కండ్లకోయ గ్రామాల సరిహద్దు వద్ద రోడ్డు విషయమై గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దేవరయంజాల్ లోని నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, ఆక్రమణకు గురైన నాళాల పునరుద్ధరణ చేపట్టాలని, ఇరిగేషన్ విభాగము నుండి పూర్తి సర్వే రిపోర్ట్ వచ్చిన గొలుసుకట్టు చెరువుల యొక్క నాళాలు, వాటి విస్తీర్ణంపై పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఇట్టి నాళాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా దేవరయంజాల్ , మందాయిపల్లి, తూంకుంట లోని చెరువులను పరిశీలించి సంబంధిత అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఏంఎన్ఆర్ జ్యోతి, శామీర్ పేట తహసిల్దార్ యాదగిరి రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ, ప్రశాంత్ మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు మాయం

## వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్

**వికారాబాద్, అక్టోబర్ 8(ప్రజా స్వరం) :**







వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్ (జిల్లా పార్టీ కార్యాలయం) లో వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా నేతలతో సమావేశం అయ్యారు. సమావేశంలో భాగంగా వారితో అనేక రాజకీయ విషయాలు చర్చించిన అనంతరం ఆయన మహిళల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత, సముచిత గౌరవం లభించాయి. ముఖ్యంగా రాజకీయ పరంగా దేశంలోనే తొలిసారిగా స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలను సగం స్థానాల్లో పాలకులను చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. ఆడశిశువు పుట్టుక నుంచి వృద్ధాప్యం వరకు వివిధ దశల్లో అండగా నిలిచి, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిపించేలా అనేక సంక్షేమ పథకాలు లోపం లేకుండా అమలు జరిగాయి. కేసీఆర్ హయాంలో అమ్మ ఒడి పథకం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా గర్భవతుల/ బాలింతల సంరక్షణ కోసం ప్రభుత్వ వాహనాలు పెట్టి ఇంటి నుండి ఆసుపత్రికి తీసుకు వచ్చి, అవసరం అయినా అన్ని పరీక్షలు ఉచితంగా చేసి, తిరిగి వారిని ఇంటి దగ్గర దింపేది. కానీ ఇప్పుడు సొంత డబ్బులతో ప్రైవేట్ వాహనాల్లో రావలసిన భారం ఏర్పడింది. కేసీఆర్ హయాంలో గర్భవతులకి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అలాగే తల్లి బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్ అందించి వారి ఆరోగ్యం మీద దృష్టి సారించారు. ఇప్పుడు అవి పూర్తిగా మాయమయ్యాయి. తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అట్లాంటి బతుకమ్మ పండుగకు తెలంగాణ ఆడపడుచులకు ఇచ్చే చీరలు సైతం కాంగ్రెస్ పాలనలో ఆగిపోయాయి. ప్రతి ఇంటికి నీరు అందించిన మిషన్ భగీరథ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం చేతకాని ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు బిందెలతో రోడ్డు మీదకు రావలసిన పరిస్థితిని తీసుకొచ్చింది. కేసీఆర్ పాలనలో మహిళలకు రక్షణ కల్పించాలనే లక్ష్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయబడిన షీ టీమ్స్ అద్భుతమైన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు అదుపు తప్పి మహిళలపై హత్యలు, మానభంగాలు వంటి నేరాలు విపరీతంగా పెరిగాయి. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు ఇస్తామన్న తులం బంగారం ఏమైంది..? తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని గొప్పలకు పోయిన రేవంత్ రెడ్డి. కేసీఆర్ హయాంలో ప్రారంభమై సమర్థవంతంగా సాగిన సంక్షేమ పథకాలను కూడా నిలిపివేశారు.

### మహిళలకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.2,500 హామీ ఏమైంది?

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామన్న హామీ ఏమైంది? అని అన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఫ్రీబస్ సర్వీస్ కల్పించిన ప్రభుత్వం ఇప్పుడు బస్సు చార్జీలు మరియు విద్యార్థుల బస్‌పాస్‌లు కూడా పెంచి సామాన్యులను అడ్డంగా దోచుకుంటుంది. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి గాను పార్టీ తీసుకువచ్చిన బ్యాకీ కార్డు లను గ్రామాల్లో ఇంటింటా పంపిణి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల జనరల్ సెక్రెటరీ శివకుమార్ మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్ మండల ఎస్సి భాగం అధ్యక్షులు శ్రీనివాస్ మండల బీ సీ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మండల ఎస్టీ విభాగం అధ్యక్షులు మహిపాల్ నాయక్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కవితా ఉపేందర్ రెడ్డి నాయకులు *నర్సింహా, రాములు, వెంకటేశం గౌడ్ మరియు వివిధ గ్రామాల మహిళా నేతలు పాల్గొన్నారు.

### ఒకే కుటుంబాలా పని చేస్తూ ముందుకు సాగాలి

వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్‌లో నిర్వహించిన వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా నేతల సమావేశానికి వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలిగా కవితా ఉపేందర్ రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శురాలిగా అనితా సత్తయ్య గౌడ్, మండల మహిళా ఉపాధ్యక్షులుగా పుష్పలత మహిపాల్ నాయక్, సంధ్యారాణి మల్లేష్ యాదవ్, మాధవి రాములు, కార్యదర్శులుగా దేవి శ్రీనివాస్, రమా అశోక్, స్వప్న మహేష్, సుజాత విఠలయ్య, సంతోష రాజు ఏకగ్రీవంగా ఎన్నికవడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు ఒక కుటుంబం మాదిరిగా ముందుకు సాగాలని, కలిసి కట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల జనరల్ సెక్రెటరీ శివకుమార్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల ఎస్సి సీ భాగం అధ్యక్షులు శ్రీనివాస్, మండల బీ సీవిభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మండల ఎస్ టి వి భాగం అధ్యక్షులు మహిపాల్ నాయక్, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కవితా ఉపేందర్ రెడ్డి నాయకులు నర్సింహా, రాములు, వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- **పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి**
- **దోమ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం**

**పరిగి, అక్టోబర్ 8(ప్రజా స్వరం) :**









కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని కార్యకర్తలకు పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి నియోజకవర్గం దోమ గార్డెన్స్ లోబుధవారం జరిగిన దోమ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రజలకు బాకీ ఉన్న హామీలను బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను మోసం చేసి అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని మహేష్ రెడ్డి గ తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ జెండాను పరిగి నియోజకవర్గంలో ఎగరవేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వరం) :**

అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ పేద ప్రజల సంక్షేమానికిప ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎంపీపీ దార సత్యనారాయణ పేర్కొన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో విషప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనలో పాల్గొనని బీఆర్ఎస్,బీజేపీ నేతలకు బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు.ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఘనవిజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు, మాజీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి,భద్రయ్య,ఆది బాలకృష్ణ,దుద్దెడ స్వామి,యాదగిరి, యేసు,స్వామి తదితరులున్నారు.

# రైతులు పంట నమోదు తప్పనిసరిగా పూర్తి చేయాలి

- **వ్యవసాయ శాఖ అధికారులు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వరం) :**

ప్రస్తుతం వానాకాలం పంట నమోదు కార్యక్రమం మండలవ్యాప్తంగా జరుగుతుండగా, ఇందుప్రియాల్ గ్రామపంచాయతీ పరిధిలో పంటల నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. రైతులు తమ పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని తీర్మలపూర్ వ్యవసాయ శాఖాధికారి (AEO) సూచించారు. వారు మాట్లాడుతూ, “రైతులు తమ తమ పంటల వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయకపోతే రాబోయే రోజుల్లో సీసీ (CCI) ద్వారా పత్తి కొనుగోలు చేయించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది” అని హెచ్చరించారు. ఆన్లైన్ ద్వారా పంటల నమోదు జరుగుతుందని, అదే ఆధారంగా ప్రభుత్వ పంట కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. కావున ప్రతి రైతు పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అలాగే పత్తి పంట సాగు చేసిన రైతులు అక్టోబర్ 10వ తేదీ లోగా తప్పనిసరిగా పంట నమోదు పూర్తి చేయాలి అని స్పష్టం చేశారు. నమోదు చేసిన రైతుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. పంట నమోదు చేయని రైతులు సీసీకి పత్తి అమ్మకానికి అనర్హులు అవుతారు అని హెచ్చరించారు. రైతులు పంట నమోదు కోసం రాగానే తమ భూ పాస్‌బుక్ తీసుకురావడం తప్పనిసరి అని అధికారులు తెలిపారు.

# అనుమతులతోనే బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి

- **తాండూరు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి**

**తాండూరు, అక్టోబర్ 8(ప్రజా స్వరం):**



దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా దుకాణాలను నిబంధన మేరకు అనుమతి పొంది ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో నివాస ప్రాంతాల్లో బాణా సంచ దుకాణాలను ఏర్పాటు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఒకే చోట అన్ని బాణాసంచా (టపాకుల) దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జన వాసాల మధ్య ఏర్పాటు చేస్తే నిబంధన మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లైసెన్సును పొందడానికి ముందు నిబంధన మేరకు ఎన్.ఓ. సీ లను పొందాలని ఆయన చెప్పారు. సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, వెంకటయ్య, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.




## అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి

- కోర్టు తీర్పు ఏదైనా ఎన్నికలకు బిఆర్ఎస్ సిద్ధం.
- కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక.
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.



**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 08(ప్రజాస్వరం):**

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఉదాంతంపై ఉదాంతంపై కోర్టు తీర్పు ఏదైనా ఎన్నికలకు సిద్ధం అవుతామని చెప్పారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ఇండ్ల ముందుకు వస్తే బాకీ కార్డులతో వారి బండారం బయటపెట్టాలని సూచించారు. కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఓటరు లిస్టును నిశితంగా పరిశీలించి కాంగ్రెస్ ఓటు చోరీని బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ ఎంపీపీ సంధ్య తిరుపతయ్య చంద్రశేఖర్ తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మతిన్ మాన్యా నాయక్ శేఖర్ శ్రావణ్ కుమార్ కరోల భాస్కర్ వడ్డేమాన్ రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయం.

- ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 8(ప్రజాస్వరం):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బొంద పెట్టడం ఖాయమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని 20వ వార్డు ప్యాటగడ్డలో ఎన్నికల నగారా మోగించి కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు అలవికాని, ఆచరణ సాధ్యం కానీ, అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి బకాయి పడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీల మేరకు మహాలక్ష్మి ద్వారా మహిళలకు 50,000, రైతు భరోసా ద్వారా 76,000, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధుల పింఛన్ల ద్వారా 44000, వికలాంగుల పింఛన్ల ద్వారా 44000, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలోనే ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాలని కోరారు.




## నామినేషన్ల ప్రక్రియను నిబంధన ప్రకారం సజావుగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ యాదయ్య

**వనపర్తి,అక్టోబర్ 8 (ప్రజాస్వరం):**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకు, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నామినేషన్ ఫారాలు స్వీకరించే ప్రక్రియలో ఒక్కో దశను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, దరఖాస్తు దారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. ఒక అభ్యర్థి నామినేషన్ వేయడానికై ఎన్ని మంది అనుచరులను హాలులోకి అనుమతించాలో, ఏ డాక్యుమెంట్లను తప్పనిసరిగా పరిశీలించాలో అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా పని చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల ఎన్నికలు ఎంతో బాధ్యతాయుతమైనవని, అధికారులు తమ పాత్రను న్యాయంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం,డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య,రంజిత్,పలువురు రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు






## విద్యార్థులు హక్కులతో పాటుగా విధులు కూడా తప్పనిసరి. జడ్జి రజని

**వనపర్తి,అక్టోబర్ 8 (ప్రజాస్వరం):**

ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కులను వినియోగించుకోవడంతో పాటు, తమ విధులను పాటించడంలో కూడా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని పేర్కొన్నారు. బుధవారం వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఆర్టికల్ 14, 19, 21ల ప్రాముఖ్యతను వివరించారు. "ఈ మూడు గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్‌గా భావిస్తారు" అని పేర్కొన్నారు. మైనర్లు, మహిళలు, వృద్ధులు, షెడ్యూల్ కులాలు, తెగలు, మానసిక వికలాంగులు, మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్టు చెప్పారు. బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఉచిత న్యాయ సలహాల కోసం నాల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించవచ్చని సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వలిగొండ మండలంలో రిజర్వేషన్ హైకోర్టు తీర్పుపై టీవీలకు అతుక్కుపోయిన జనం

**వలిగొండ,అక్టోబర్ 8(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టు ఇచ్చే తీరుపై సర్వత్ర ఉత్కంఠత నెలకొంది. వలిగొండ మండల కేంద్రంలో .స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు ఏవిధంగా రానున్నదని జనం మధ్యాహ్నం 12 గంటల నుండి టీవీల ముందు కదలకుండా అతుక్కుపోయారు. మండల కేంద్రంలోని పలు షాపులలో రాజకీయ ఆసక్తి ఉన్న వారంతా టీవీల ముందు వీక్షిస్తూ కనిపించారు. హైకోర్టు తీర్పు లంచ్ తర్వాత రానుండడంతో రిజర్వేషన్లు మారాలని కొంతమంది రిజర్వేషన్లు అదేవిధంగా ఉండాలని కోరుకుంటున్న ఆశావాహులలో టెన్షన్ వాతావరణం. కనిపిస్తుంది.





## దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ సేవా పథకం అందుకున్న డాక్టర్ రెడ్డి జిష్ణు

**బంగారుపాలెం అక్టోబర్ 8(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం బోడబండ్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ నరసింహులు & నారాయణమ్మ మనవడు (లేట్)ధనంజయ ఆదిలక్ష్మి గార్ల కుమారుడు 2022 23 వ సంవత్సరం ఎన్ఎస్ఎస్ రాష్ట్రీయ సేవ యోజన కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఆరు లక్షల మంది వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. ఇందులో 30 మంది దేశవ్యాప్తంగా ఎంపిక కాబడ్డారు. అందులో చిత్తూరుకు చెందిన డాక్టర్ రెడ్డి జిష్ణు డి నారాయణ డెంటల్ హాస్పిటల్ (నెల్లూరు) ఎంపిక కాబడి మన దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారిచే అక్టోబర్ 6 తేదీన మన దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ సేవా పథకం అవార్డు అందుకున్నారు. అనంతరం బోడబండ్ల సర్పంచి జే. నిర్మల మొగిలీశ్వర్ అతని నివాసంలో కలుసుకొని బొకే అందజేసి, స్వీట్లు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మీడియాతో మొగిలిశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రపతి మురము చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తమ గ్రామమైన బోడబండ్ల కె కాకుండా మండలానికి జిల్లాకు గర్వకారణమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జిష్ణు అవ్వ తాతలు,తల్లి ఆదిలక్ష్మి బోడబండ్ల గ్రామస్తులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి మల్లెమడుగు విద్యార్థి షేక్ నసిమ ఎంపిక

**ఖమ్మం,అక్టోబర్ 8 (ప్రజాస్వరం):**


మున్సిపల్ స్పోర్ట్స్ పార్క్ ఫుట్బాల్ టార్ఫ కోర్టు ఖమ్మం లో ఎస్.జి.ఎఫ్. అండర్ 19 బాలికల ఫుట్బాల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం ఎంపిక లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థి షేక్ నసిమ తొమ్మిదవ తరగతి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. నసిమ గత సంవత్సరం.ఎస్.జి.ఎఫ్.అండర్ 17 రాష్ట్ర స్థాయి బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నదని వారు తెలిపారు. ఈ క్రీడలు సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో అక్టోబర్ 10,11,12, తేదీల్లో జరుగనున్నాయి రాష్ట్ర స్థాయి అండర్ 19 బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సాంబమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు,59,60 డివిజన్ కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్, గ్రామ పెద్దలు బొజర్ల సూర్యం, కృష్ణమూర్తి, కృష్ణ, జానీమియ, తాటికొండ శ్రీనివాస్, తిరుపతిరావు, వైకుంఠచారి, పాఠశాల ఉపాధ్యాయులు నసిమ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## జామాకులకూ ఆన్లైన్ హవా కోట్ల రూపాయల బిజినెస్!

- ఇదేం విడ్డూరం అని అంటున్న ప్రజలు

**హైదరాబాద్,అక్టోబర్ 8(ప్రజాస్వరం):**





దేశంలో ఇప్పుడు పండ్లు మాత్రమే కాదు, వాటి ఆకులకీ ఆన్లైన్ మార్కెట్ తెరుచుకుంది. ఎండిన, పచ్చి జామాకులకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఆరోగ్య ప్రయోజనాలు అధికంగా ఉన్నాయని తెలిసి ప్రజలు కొనుగోలుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. జామాకులు శరీరానికి పలు రకాలుగా మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో, డయాబెటిస్ నియంత్రణలో సహాయపడతాయని చెప్పబడుతోంది. ఈ కారణంగానే మార్కెట్‌లో వీటి డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈకామర్స్ దిగ్గజం అమెజాన్‌లో 50 తాజా జామ ఆకులు రూ.300కు, మరో ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్‌లో ఎండిన 20 జామ ఆకులు రూ.300కు విక్రయిస్తున్నాయి. కొన్నిచోట్ల ప్యాకింగ్, డ్రై ప్రాసెసింగ్ పేరుతో ధరలు మరింత పెంచి వసూలు చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది జామాకుల వ్యాపారం దేశవ్యాప్తంగా రూ.1300 కోట్లకు చేరిందని అంచనా. ఇప్పుడు ఇది ఇంకా పెరగొచ్చని వ్యాపార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో జామాకులకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే చూస్తూ "ఇంతవరకు జామ పండు మాత్రమే తిన్నాం, ఇప్పుడు ఆకులు కూడా అమ్ముతున్నారా?" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



## మాస్ జాతర నుంచి మరో పాట

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లీష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.



## కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.



## ఓటిటిలోకి వార్ 2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో




ఇండియా పతానానికి ఎ`లాన్ చేస్తాయి. ఈ మిషిన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

## మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడిరగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడిరగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.



## లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ|నితి| కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, **EDITOR : PURAM MAHESHWAR.** RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999